మాజీ ఎమ్మెల్యే పరామర్శ

అచ్చలాపూర్‌లో రామ్మోహన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

తాండూర్, మార్చి 20 : మండలంలోని అచ్చలాపూర్‌లో రిటైర్డ్ ఎంఈవో దుద్దిళ్ల నారాయణరావు కుమారుడు ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ దుద్దిళ్ల రామ్మోహన్‌రావు అనారోగ్యంతో మరణించగా, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే తాండూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు రామగోని మహీధర్‌గౌడ్ తండ్రి సత్యనారాయణగౌడ్ మృతి చెందగా గంపలపల్లిలో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ ఏఎంసీ మాజీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, మాజీ ఉప సర్పంచ్ అడ్వాల సత్యనారాయణ, సోదన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

విద్యార్థినుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, మార్చి 20 : విద్యార్థినుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడంతోపాటు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేయడం జరుగుతుందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సౌకర్యాలు అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం 30పకడల దవాఖానను సందర్శించి నిర్మాణ పనులు పరిశీలించారు. ఇక్కడ సంబంధిత అధికారులున్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

కాగజ్‌నగర్ రూరల్, మార్చి 20: కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉపాధ్యాయుడికి జాతీయ స్వదేశీ భూషణ్ అవార్డు

మందమర్రి, మార్చి 20: మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో హింది ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జామి ప్రసాదరావు జాతీయ స్వదేశీ భూషణ్–2025 అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాలలో హింది బోధిస్తూ, వందలాది రచనలకు గుర్తింపుగా స్వదేశీ సంస్థాన్ ఇండియా సంస్థ అవార్డుకు ఎంపిక చేసింది. వచ్చే నెల 1 నుంచి 5వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో ప్రసాద రావుకు అవార్డును ప్రదానం చేయనున్నారు. స్వదేశీ భూషణ్ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయుడిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

14 దరఖాస్తులు పరిష్కారం

బెల్లంపల్లి, మార్చి 20 : రెండు వారాల్లో తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించిన భూ సమస్యల పరిష్కార వేదికలో డివిజన్ పరిధిలో మొత్తం 14 దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆర్డీవో హరికృష్ణ తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏసీపీ రవికుమార్‌తో కలిసి మాట్లాడారు. డివిజన్ పరిధిలో మొత్తం 34 దరఖాస్తులు రాగా 14 దరఖాస్తులు మండల స్థాయిలో పరిష్కరించగా, నాలుగు దరఖాస్తులు డివిజన్ స్థాయి కమిటీకి వచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశంలో బెల్లంపల్లి మున్సిపాలిటీతో పాటు ఏడు మండలాల తహసీల్దార్లు, ఎస్ఐలు, ఎంపీవోలు, అధికారులు పాల్గొన్నారు.

కాకతీయ కెనాల్లో యువకుడు గల్లంతు

తిమ్మాపూర్, మార్చి20: సరదాగా ఈత కోసం వెళ్లిన విద్యార్థి ప్రమాదవశాత్తు కెనాల్‌లో గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జన్నారానికి చెందిన వాసాల అరవింద్ (22) కరీంనగర్‌లోని ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి అలుగునూర్‌లోని కాకతీయ కెనాల్‌లో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లాడు. ఈత కొడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాకతీయ కెనాల్‌లో అరవింద్ గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న ఎల్ఎండీ పోలీసులు అక్కడికి చేరుకొని ఆచూకీ కనుగొనేప్ర యత్నం చేస్తున్నారు. అరవింద్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ పోలీసులు తెలిపారు.

యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యం

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- జాబ్ మేళాకు విశేష స్పందన

ఆసిఫాబాద్‌లో ఎంపికైన వారికి పత్రాలు అందిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 20: నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం ఫ్రాన్స్‌కాన్ సంస్థ సహకారంతో గురువారం జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో జాబ్ మేళా నిర్వహించగా విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జీవితంలో ఏ ఉద్యోగం చేసినా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరాలని పేర్కొన్నారు. జాబ్ మేళాకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, బుర్స పోచయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్

మహిళకు బహుమతి అందిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

కాసిపేట, మార్చి 20 : కుటుంబాన్ని తీర్చిదిద్దడంతోపాటు దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ పేర్కొన్నారు. గురువారం కాసిపేట మండల కేంద్రంలోని రైతువేదికలో జిల్లా వయోజన విద్య, సఖీ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు వేడుకలకు జిల్లా వయోజన విద్యాశాఖాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరయ్యారు. ముందుగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. ఇక్కడ సఖీ లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు బండ శాంకరి, డీఆర్‌డీలు సుమన్, అశోక్‌రావు, అక్షర వలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ వీవోపే, మహిళలు అధికారులున్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

లక్షెట్టిపేట, మార్చి 20 : మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన సయ్యద్ సాదిక్ హుస్సేన్, సయ్యద్ జావిద్ హుస్సేన్ తల్లి ఇటీవల మరణించగా, వారి నివాసానికి గురువారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్, మాజీ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, షేక్ చాంద్, మెట్ట రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

జన్నారం, మార్చి 20 : విద్యార్థులు పదో తరగతి పరీక్షలు ఎలాంటి భయంలేకుండా ఆత్మస్థైర్యంతో రాయాలని మంచిర్యాల జిల్లా పరిషత్ సీఈవో గణపతి సూచించారు. మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌లోని విద్యార్థులకు పరీక్షలు రాసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలా చదువుకోవాలి, పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలకు ఎంత సమయంలో రాయాలి అనే వాటిపై అవగాహన కల్పించారు. ఇక్కడ డీబీసీడీవో జనార్దన్, రిసోర్స్‌పర్సన్ అశోక్‌రావు, కార్యదర్శి రాహుల్ పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

కౌటాల, మార్చి 20 : సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు మహిళా రైతులకు అందుబాటులో ఉన్నట్లు ఎంఏవో ప్రేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 6 బ్యాటరీ పంపులు, 6తైవాన్ పంపులు, 3 రొటోవేటర్లు, 1 బండ్ మేకర్, 4 డిస్క్ ప్లోలు సబ్సిడీపై ఉన్నట్లు ఆమె తెలిపారు. కావాల్సిన రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో బాయిబాట

తాండూర్, మార్చి 20 : బెల్లంపల్లి ఏరియా తాండూర్ మండలంలోని ఏరియా వర్క్‌షాప్‌లో గురువారం ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాయిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్రటరీ జనరల్ మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు బాయి బాటలో భాగంగా వర్క్‌షాప్‌ను సందర్శించామన్నారు. వివిధ సమస్యలపై కార్మికులు వివరించారని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంగెం ప్రకాశ్‌రావు, ఏరియా సెక్రటరీ చంద్రకుమార్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ యూనస్, పోశం, రాజేశ్, దాస్, సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రెబ్బెన, మార్చి 20: సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు రాయిళ్ల నర్సయ్య, కార్యదర్శి చల్లూరి అశోక్ కోరారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ధర్నాలు, రాస్తారోకోలు సమ్మెలు చేసినా కూడా సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెలా 7లోపు వేతనాలు చెల్లించాలని, కోల్ ఇండియాలో అమలవుతున్న వేతనాలు సింగరేణిలో అమలుచేయాలని కోరారు.

కేకే గ్రూప్ ఏజెంట్‌కు సన్మానం

కాసిపేట, మార్చి 20 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై కేకే గ్రూప్ మైన్స్ ఏజెంట్ రాంబాబును టీబీజీకేఎస్ నాయకులు సన్మానించారు. కాసిపేట 2 ఇంక్లైన్ గని పరిశీలనకు వచ్చిన సందర్భంగా నూతనంగా ఏజెంట్ బాధ్యతలు తీసుకున్న రాంబాబును శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు సారంగ పాణి, శివ, ఉదయ్, శ్రీను, వెంకటేశ్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

చెన్నూర్ టౌన్, మార్చి 20 : శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని చెన్నూర్ పట్టణ సీఐ పోలినేని దేవేందర్ రావు పేర్కొన్నారు. పట్టణ సీఐగా బదిలీపై చెన్నూర్ వచ్చిన ఆయన గురువారం ఎస్సారార్ ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. శాంతి భద్రతలు పరిరక్షణకు సిబ్బందితోపాటు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై పలువురు సీఐ దృష్టికి తేగా, ప్రత్యక్షంగా రెండు రోజులు పరిశీలించానని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువత గంజాయి మత్తులో పడవద్దని సూచించారు. ఇక్కడ ఎస్ఐ సుబ్బారావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఆర్కే 7 గని సందర్శన

శ్రీరాంపూర్, మార్చి 20 : సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు గురువారం ఆర్కే 7 గనిని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదాలు గనిపై కార్మికులను కలిశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, ఫిట్ కార్యదర్శి మారపల్లి సారయ్య, ట్రేడ్ మెన్స్ నాయకులు సురేశ్, ఫిట్ సహాయ కార్యదర్శి సామిని సదానందం, నాయకులు రాజ్‌కుమార్, ఎంబడి తిరుపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

లింగాపూర్, మార్చి 20: వందరోజులు పనిదినాలు పూర్తి చేసుకున్న ఉపాధి కూలీలకు నూతనంగా పనులు కల్పించాలని ఆ యా గ్రామాల్లోని కూలీలు తెలిపారు. మా మిడిపల్లి, చోర్‌పల్లి, కంచనపల్లి, కొత్తపల్లి, పిక్లతండా, చిన్నదాంపూర్, లొద్దిగూడా, కొ లాంగూడా గామాల్లో 2024,25 ఆర్థిక సం వత్సరంలో పూర్తయిన కూలీలకు నూతన పనులు కల్పించాలని కోరారు. ఎండలు మండుతున్న తరుణంలో పని ప్రదేశంలో తాగునీటితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. సాంకేతిక కారణాల వల్ల నిలిచి పోయిన కూలి డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం లక్ష సంతకాల సేకరణ

లక్ష సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నేతలు

మంచిర్యాల (ఏసీసీ), మార్చి 20 : పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని గురువారం జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నేతలు లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ బిల్లుకు అనుకూలంగా 32 పార్టీలు లేఖలు ఇచ్చాయని, తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానంచేసి పంపాయని నాయకులు తెలిపారు. రాజ్యాంగం ప్రకారం తమకు దక్కాల్సిన వాటా దక్కకుండా, అగ్రవర్ణ పార్టీలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర సర్కారు బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుమ్ముల శ్రీనివాస్, డా.రఘునందన్, శాఖపూరి భీంసేన్, అక్కల రమేశ్, శ్రీపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలతో స్నేహభావం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐలు కిరణ్‌కుమార్, సౌజన్య

తాండూర్, మార్చి 20: క్రీడల వల్ల యువతలో స్నేహభావం పెంపొందుతుందని తాండూర్, మాదారం ఎస్ఐలు కిరణ్‌కుమార్, సౌజన్య పేర్కొన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయ ఆవరణలోని మైదానంలో తాండూర్ ప్రీమియర్ లీగ్ సీజన్–2 క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఇక్కడ నిర్వాహకులు మైదం అనిల్‌కుమార్, మాసాడి శశివర్ధన్, సాలిగామ శివ, ఎండీ అలీంఖాన్, వెంకటస్వామి, ప్రమోద్, సహాన కిరణ్, సల్మాన్, శ్రీధర్, అనుదీప్ రాజు, నాయకులు చిలువేరి శేషగిరి, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాసిపేట గనిపై కార్మికుడికి అస్వస్థత

కాసిపేట, మార్చి 20 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 1వ గనిలో గురువారం కార్మికుడు శశికాంత్ అస్వస్థతకు గురైనట్లు పలువురు కార్మికులు తెలిపారు. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం బీ జూన్ దవాఖానకు తరలించారు. పలువురి కార్మికుల కథనం మేరకు, కార్మికుడు శశికాంత్ గురువారం ఉదయం 5 గంటలకు ఫ్రీ షిఫ్ట్‌లో విధులకు హాజరయ్యాడు. గనిలో తెగిపోయిన తాడును జాయింట్ చేసే పనిచేయగా పని పూర్తి కాకపోవడంతో అధికారుల ఒత్తిడి మేరకు మొదటి షిఫ్ట్‌లో కూడా పనిచేసి మధ్యాహ్నం రెండున్నర గంటలకు గనిపైకి వచ్చి కళ్లు తిరిగి పడిపోయాడు. దీంతో బీజూన్ దవాఖానకు తరలించారు. అధికారుల ఒత్తిడిలో అదనంగా షిఫ్టు నిర్వహించే కార్మికుడికి కనీసం తిన డానికి ఏదైనా పంపించాల్సి ఉండగా అవేవి పంపకపోవడంతో ఆకలితో అస్వస్థతకు గురై ఈ సంఘటన జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తాండూర్, మార్చి 20 : రేచిని రోడ్డు రైల్వేస్టేషన్‌లో గురువారం తెల్లవారుజామున రెండు గంటలకు కాజీపేట నుంచి బల్లార్షాకు వెళ్లే ఆజ్ని ప్యాసింజర్ రైలులో రవాణాకు సిద్ధంగా ఉన్న దాదాపు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఇన్‌స్పెక్టర్ ఆర్పీఎఫ్ రామగుండం ఆధ్వర్యంలో పట్టుకున్నట్లు ఆర్పీఎఫ్ ఏఎస్ఐ మోహన్ రాథోడ్ తెలిపారు. రైల్లో ప్రయాణికులు వాడే టాయిలెట్స్‌లో రేషన్ బియ్యం దాస్తున్నట్లు ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం అందడంతో ముందస్తుగా రేచిని రోడ్ రైల్వే స్టేషన్ చేరుకోగానే ప్లాట్‌ఫారంపై రవాణాకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. తమను చూసి స్మగ్లర్లు బియ్యాన్ని వదిలి పారిపోయారన్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని బెల్లంపల్లి రెవెన్యూ అధికారులకు అందజేస్తామని తెలిపారు.

కళాశాలలో అడ్మిషన్ల కోసం కరపత్రాల విడుదల

చెన్నూర్ రూరల్, మార్చి 20 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025–26 విద్యా సంవత్సానికి అడ్మిషన్ ప్రక్రియను గురువారం ప్రారంభించారు. ఇందులో భాగంగా కరపత్రాలను ప్రిన్సిపాల్ ఎంవీ పట్వర్ధన్ విడుదల చేశారు. కళాశాల ప్రత్యేకతలు, ప్రాధాన్యతలను వివరించారు. చెన్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో చేరాలని ప్రిన్సిపాల్ కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం కిశోర్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 20: స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో గురువారం నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 19వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో 6,7,8 ఫారం దరఖాస్తులు 5,481 వచ్చాయని తెలిపారు. 4,559 దరఖాస్తులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వివరాలు సక్రమంగా లేని 369 దరఖాస్తులు తిరస్కరించినట్లు తెలిపారు. 553 దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించినట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్‌స్థాయి ఏజెంట్ల జాబితాను అందించాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గ్రామ సంతల వేలం

జన్నారం, మార్చి 20 : మండలంలోని పొనకల్ పంచాయతీలో ప్రతిరోజూ నిర్వహించే సంతకు గురువారం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్ సమక్షంలో కార్యదర్శి రాహుల్ వేలం పాట నిర్వహించారు. పొనకల్ గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ బోయిని రాజన్న రూ.3.9 లక్షలకు సొంతం చేసుకున్నాడు. పొనకల్‌లో ప్రతి మంగళవారం నిర్వహించే వార సంతను శనివారానికి వాయిదా వేశారు. రేండ్లగూడ పంచాయతీలో ప్రతి సోమవారం నిర్వహించే పశువుల సంతకు స్పెషల్ అఫీసర్ కస్తూరి శ్రీకాంత్, ఎంపీవో జలెందర్ సమక్షంతో పంచాయతీ కార్యదర్శి లకావత్ శ్రీనివాస్ వేలం పాటను నిర్వహించగా దేవునిగూడ గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కొంతం సత్తయ్య రూ.4.9 లక్షలకు సొంతం చేసుకున్నాడు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అల్లం రవి, గ్రామస్తులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

తాండూర్, మార్చి 20 : మండల కేంద్ర తాండూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో 2025–26 సంవత్సరానికి గాను ప్రతి బుధవారం నిర్వహించే వారసంతకు ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం వేలంపాట నిర్వహించారు. తంగళ్లపల్లికి చెందిన మోమిన్‌అలీ అత్యధికంగా రూ.1.02 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి దొండ దివాకర్, వేలం పాట డిపాజిట్‌దారులు, గ్రామస్తులు, సిబ్బంది ఉన్నారు.

సీనియర్ సిటిజెన్ యాక్ట్‌కు ప్రతిపాదన

తాండూర్, మార్చి 20 : గంపలపల్లి గ్రామానికి చెందిన బర్ల సుగుణ కుమారులిద్దరూ తల్లి సాధక బాధకాలు చూడడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. ఈ విషయంలో మండల టీమ్ తల్లికి అన్యాయం జరుగుతుందని సీనియర్ సిటిజెన్ యాక్ట్ అమలు చేసేందుకు బెల్లంపల్లి ఆర్డీవోకు ప్రతిపాదన కోసం నివేదిక పంపించినట్లు తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్, తదితరులున్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

బెల్లంపల్లి, మార్చి 20 : దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డీసీహెచ్ఎస్ కోటేశ్వర్‌రావు తెలిపారు. గురువారం వంద పడకల దవాఖానను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ దవాఖాన సూపరింటెండెంట్ కిరణ్‌కుమారి, ఆర్ఎంవో మూర్తి, నర్సింగ్ సూపరింటెండెంట్ జోస్నిని, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ ఉన్నారు.

దివ్యాంగుడికి న్యాయం చేయండి

కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎన్‌హెచ్ఆర్సీ చైర్మన్ రమేశ్

కెరమెరి, మార్చి 20: మండలంలోని లక్మాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఇస్లావత్ శ్రీకాంత్‌కు న్యాయం చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేశ్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, పది సంవత్సరాలుగా సదరం క్యాంపులకు తిరుగుతున్నా డాక్టర్లు దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దివ్యాంగుడికి పింఛన్ సైతం దొరకక, ఇటు పనులు చేయరాక జీవనం భారంగా మారిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

వంద శాతం పన్ను వసూలు చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్

తిర్యాణి,మార్చి 20: నిర్ణీత గడువులోగా వంద శాతం ఇంటి పన్ను వసులయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటిపన్ను వసూలు, పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీల నిర్వాహణ తదితర అంశాలపై గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో వ